నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

గురువారం 4 జనవరి 2024
THURSDAY, JANUARY 4, 2024
YADADRI BHUVANAGIRI
పేజీలు : 8
PAGES






# 'గృహలక్ష్మి' ఎత్తేశారు

## పేదల సొంతింటి ఆశలు గల్లంతు

- జిల్లాలో 8,400 మంది దరఖాస్తు
- ఇప్పటికే రూ.3లక్షల సాయం కోసం ప్రొసీడింగ్ ఆర్డర్ల అందజేత
- అనేక చోట్ల ఇంటి నిర్మాణ పనులు ప్రారంభం
- బంగారం కుదవబెట్టి వడ్డీలకు అప్పు తెచ్చిన వైనం
- ఇప్పుడు స్కీమ్ రద్దు చేయడంతో లబ్ధిదారుల ఆందోళన

5లో..

పేదలకు సొంతింటి నిర్మాణం ఓ కల. ఆ ఆకాంక్షను సాకారం చేసేందుకు నాటి కేసీఆర్ ప్రభుత్వం ముందుకొచ్చింది. గృహలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చింది. ఇంటి నిర్మాణం కోసం రూ. 3లక్షల సాయం అందించాలని భావించింది. ఈ మేరకు లబ్ధిదారులకు ఆర్డర్ కాపీలను కూడా అందించింది. దాంతో లబ్ధిదారులు అప్పులు తెచ్చి, బంగారం కుదవబెట్టిన డబ్బుతో ఇంటి నిర్మాణాలు కూడా ప్రారంభించారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని రద్దు చేసింది. దాంతో జిల్లాలో సుమారు 8,400 మందికి ఆర్థిక సాయం అందకుండా పోయినట్లయ్యింది. దీనిపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొనసాగుతున్న పథకాన్ని అర్ధాంతరంగా రద్దు చేయడం ఏంటని భగ్గుమంటున్నారు.

– యాదాద్రి భువనగిరి, జనవరి 3 (నమస్తే తెలంగాణ)

మధ్య పేజీల్లో..



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కె.జెండగే

## బాలల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

ఈ నెల 31 వరకు ఆపరేషన్ స్మైల్‌ను సమన్వయంతో నిర్వహించాలి

వివిధ శాఖల అధికారుల సమావేశంలో కలెక్టర్ హనుమంతు కె.జెండగే

వివరాలు 3లో...

# ఆర్టీసీ అద్దె బస్సుల సమ్మె సైరన్

## ఈ నెల 5 నుంచి చేసేందుకు సన్నద్ధం



- మహాలక్ష్మి పథకంతో ప్రయాణికుల సంఖ్య పెరిగిందంటున్న బస్సుల యజమానులు
- అధిక లోడ్‌తో మరమ్మతులకు గురవుతున్నామని ఆందోళన
- బస్సుల నిర్వహణ భారం పెరిగిందని ఆవేదన
- తమ సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్
- ఉమ్మడి జిల్లాలో 7 డిపోల పరిధిలో 254 అద్దె బస్సులు
- సమ్మెతో సంక్రాంతి ప్రయాణాలకు ఇబ్బందే..

మహాలక్ష్మి పథకంలో మహిళలకు ప్రభుత్వం పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో ప్రయాణికుల సంఖ్య రెండింతలు పెరిగింది. బస్సులు కెపాసిటీకి మించి వెళ్తున్నాయి. దాంతో బస్సులు తరుచూ మరమ్మతులకు గురవుతున్నాయంటున్నారు ఆర్టీసీ అద్దె బస్సుల యజమానులు. కేఎంపీఎల్ కూడా రావడం లేదంటున్నారు. ఖర్చుల భారం భరించలేమంటూ ఈ నెల 5 నుంచి సమ్మెకు దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో ఆర్ఎంకు సమ్మె నోటీసులు ఇచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 7 డిపోల పరిధిలో 254 అద్దె బస్సులు నడుస్తున్నాయి. కేఎంపీఎల్ తగ్గించి చార్జీలు ఇవ్వాలని, బస్సు టైర్లను బల్క్ రేట్లకే అందజేయాలని, ప్రమాదం జరిగినప్పుడు క్లైయిమ్‌కు ఇబ్బంది లేకుండా చూడాలని పలు డిమాండ్లను అద్దె బస్సు యజమానులు ప్రభుత్వం ముందుంచారు. సమ్మెతో సంక్రాంతి పండుగకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు ఇబ్బందిగా మారనున్నది.

– నల్లగొండ సిటీ, జనవరి 3

# జీవన భృతి కల్పించాలి




ఆలేరులో భిక్షాటన చేస్తూ నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

## కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆటో డ్రైవర్ల విన్నపం

ప్రభుత్వమే మా కుటుంబాలను ఆదుకోవాలి

భిక్షాటన చేసి నిరసన తెలిపిన ఆటో డ్రైవర్లు

2లో..

## 8న ప్రభుత్వ ఐటీఐలో జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళా

భువనగిరి అర్బన్, జనవరి 3 : భువనగిరి ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 8న జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళాను నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుజయ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాకు ప్రముఖ కంపెనీలు రానున్నాయని, అర్హులైన విద్యార్థులు సంబంధిత పత్రాలతో హాజరై వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

